# దేవుని పిల్లలు గృహనిర్వాహకులైయున్నారు

## God's Children are Stewards

**పాఠ్యోద్దేశము** : నిత్యత్వమునందు మన యొక్క స్వాస్థ్యములను పొందుటకు నేడు దేవుని యొక్క స్వాస్థ్యములను క్రైస్తవులు ఎట్లు వినియోగించు కొందురో చూపించుట.

**లేఖన భాగము** : లూకా 16:1-12.

### ఈ ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

యేసు యొక్క ఉద్దేశము మినహాయించి, ఐదవ పాఠము చూడుము

**లక్ష్యము** : యేసు ఈక్రింది విధముగా చెప్పినప్పుడు తన లక్ష్యమును తెలిపెను, "అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపా దించుకొనుడి, ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదలి పోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను". (లూకా 16:19).

### ఉపోద్ఘాతము

"పెద్ద దృశ్యము" నకు సంబంధించి "మన సామర్థ్యము"ను ఉపయోగించుట యందు మన అనుచితమైన ప్రవర్తనను గూర్చి క్రైస్తవ విద్యార్థులను యేసు హెచ్చరించు నట్లు ఈ పాఠము యొక్క ఉపదేశము నందు ఒక ప్రయత్నము జరుగును. ఆ పెద్ద దృశ్యము క్రైస్తవులు తమ జీవితము యొక్క "తాత్విక" దృష్టియైయున్నది. (తాత్వికదృష్టి అనగా దేవుడు దేవుని సంకల్పముతో ప్రతిదానిని ఆలోచించుట). దయచేసి ఐదవ పాఠము యొక్క ఉపోద్ఘాతమును సమీక్షింపుము. ఈ దృక్పథము "ప్రస్తుత జీవితము మరియు రాబోవు జీవితము"నకు కూడా సంబంధించినదైయున్నది. (1 తిమోతి 4:8). ఈ ఉపమానము నందు మనము ఆత్మ సంబంధమైన లోక దృక్పథమునకు సరిపడా జీవించక పోవుటను యేసు గద్దించెను. ఈ పాఠము నందలి గద్దింపుభావము గ్రంథకర్త నుండి కాకుండ మన ప్రభువు నుండి వచ్చుచున్నది గనుక దయచేసి అంగీకరించుము. యేసు యొక్క హెచ్చరిక ఈ క్రింద పేర్కొన్న లేఖనభాగమునందు కనిపించును.

> *అన్యాయస్థుడైన ఆ గృహనిర్వాహకుడు యుక్తిగా నడచుకొనెనని వాని యజమానుడు వాని మెచ్చుకొనెను. వెలుగు సంబంధులకంటె ఈలోక సంబంధులు తమ తరమును బట్టి చూడగా యుక్తిపరులైయున్నారు* — *లూకా 16:8*

"ఈ యుగ సంబంధమైన కుమారులు" కాలము నందు భౌతిక లోకమునందు నివశించిన ప్రజలను గూర్చినదైయున్నది. ఈ ప్రజలు లోకసంబంధమైన దృక్పథము గల ప్రజలైయున్నారు, ఇది పూర్తిగా "తాత్వికచింతన" కాదు, వాస్తవానికి ఇది "నాస్థికత్వమైయున్నది" ఎందుచేతననగా వాస్తవ దృక్పథముతో చూచిన ఈ విషయము నిలబడుటకు ఆధార రహితమైయున్నది వీటన్నిటిని బట్టి ప్రజలు ఆస్థికులవుదురు లేదా నాస్థికులవుదురు. నాస్థికులు మరింత చతురతగల యుక్తిపరులై యుందురని యేసుచెప్పెను, ఎందుచేతననగా వారి యొక్క స్వాధీనములోవున్న వస్తువులను ఈ యుగమునందు తమ భవిష్యత్తును భద్రపరచు కొనుటకు వారి ఆత్మ శరీరమును విడుచువరకు ఉపయోగింతురు.

"వెలుగు కుమారులు క్రైస్తవులైయున్నారు," వీరు దేవుడు తన కుమారుని ద్వారా మనలను ఎందుకు మరియు ఎట్లు సృజించెనను వాటిని బాగుగా యెరిగినవారై యున్నారు. (యోహాను 1:1-4; 1 థెస్స. 5:4-6). మన పాపములు క్షమించుటకొరకైన కృపను మనము అంగీకరింతుము. అందుచేత, మనము వెలుగులోనడుతుము (1 యోహాను 1:5-9). తన ప్రజల కొరకైన దేవుని కృపల (ఆ కృపలు సిలువయందు వుంచిన విశ్వాసముపై ఆధారపడెను) యొక్క ఉద్దేశము ఈ లోకమునకు "ఉప్పు మరియు వెలుగు" అవునట్లు మన అభివృద్ధి కొరకైయున్నవి (మత్తయి 5:13-16; ఫిలిప్పీ. 2:14-16). దేవుడు ఆదాము, హవ్వలకు ఇచ్చిన నిబంధనను అతిక్రమించిన తరువాత దేవుని సృష్టికి యేమి సంభవించెనో దానిని గూర్చి క్రైస్తవులు బాగుగా యెరిగిన వారై యున్నారు. బాగుగా యెరిగిన దానియొక్క ఫలితము మన నిరీక్షణ అపొస్తలుడైన పౌలు రోమాలో వున్న క్రైస్తవులకు వ్రాసిన పత్రికయందు పేర్కొన్న దానిపై దృష్టించ బడును. రోమా 8:18-25 చూడుము.

ప్రస్తుతము ఈ లోకమునందు వున్న ప్రజలు కాలమునందు తమ భద్రతను గూర్చి ఆలోచింతురు, వారు నిత్యత్వము నందు తమ భద్రతను గూర్చి ఆలోచించు దేవుని ప్రజలకంటే ఎట్లు మరింత యుక్తిగల వారై యున్నారో యేసు చెప్పినఉపమానము చూపించును. ఈ గృహనిర్వాకుని యొక్క అక్రమమును యేసుమంచిదని చెప్పుటలేదు చెడ్డవానిని గూర్చిన ఉపమానము ఉపయోగించుటచే కేవలము ఒక విషయమును ఆయన తెలియజేయుచున్నాడు. ఎనిమిదవ వచనము నందు వున్న యజమానుడు యేసు కాదు, అతడు అన్యాయస్థుడైన గృహనిర్వాహకునిపై యజమానుడైయున్నాడు.

### పాఠము

ఉపమానము చదివిన తరువాత అన్యాయస్థుడైన ఈ గృహనిర్వాహకుని గూర్చిన కొన్ని సంగతులను మనము గమనించుదము, అప్పుడు మనము కూడా అతని గృహ నిర్వాహకత్వమును అభినందింతుము. అతని ఉద్యోగమునకు మరియు అతడు అర్థము చేసుకున్న సంగతులకు మరియు మన క్రైస్తవ స్థానమునకు మరియు మనము అర్థము చేసుకున్న సంగతులకు మధ్యగల సారూప్యతను దయచేసి యెరుగుదుము.

*మరియు ఆయన తన శిష్యులతో ఇట్లనెను - ఒక ధనవంతుని యొద్ద ఒక గృహనిర్వా హకుడుండెను. వాడతని ఆస్థిని పాడుచేయుచున్నాడని అతనియొద్ద వాని మీద నేరము మోపబడగా...*

*లూకా 16:1.*

అన్నిటికంటె ముందుగా, అతడు గృహనిర్వాహకుడైయున్నాడు అని గమనించ వలెను. అతడు మరొకని యొక్క ఆస్థులపై తాత్కాలిక యజమానుడై యున్నాడు. కేవలము రెండు రకములైన గృహ నిర్వాహకులు కలరు (మత్తయి 25:32). మంచివారు (గొఱ్ఱెలు) మరియు చెడ్డవారు (మేకలు) వుండిరి. అతడు మేకయై యున్నాడు. అతి త్వరలో ఈ యజమానునికి ఇక ఎంతమాత్రమును తను గృహనిర్వాహ కునిగా వుండని సమయము ఆసన్నమైనదని అతడు అర్థము చేసుకొనెను. అతని ఉద్యోగము అతి త్వరలో తీసి వేయబడుతుందని సమాచారము అతడు పొందిన సమయమునకు మరియు ఇక ఎంతమాత్రమును గృహ నిర్వాహకుడుగా అతడు వుండని దినమునకు మధ్య కొంత సమయము వెసులుబాటు వున్నది. యేసు తన ఉపమానము యొక్క లక్ష్యమును సాధించుటకు ఈ "వెసులుబాటు సమయము"ను ఉపయోగించుకొనెను. తన భవిష్యత్తు ప్రమాదస్థితిలో పడబోతుందని గ్రహించినపుడు ఆ గృహ నిర్వాహకుడు తన ప్రస్తుత స్థానమును తన భవిష్యత్తు మరింత భద్రతగలదిగా చేసుకొనుటకు ప్రారంభించెను. నిజముగా, అతడు చేసినది తప్పే, కాని అతడు యుక్తిపరుడనిమనము అంగీకరించవలెను. అతడు "వెలుగు కుమారుల" కంటే ఎక్కువైన యుక్తి పరుడనియేసు చెప్పెను.

అతడు ఎట్లు యుక్తిపరుడు? అన్నిటికంటే మొదటిగా, ఈ గృహనిర్వాహకుడు తన ఉద్యోగము త్వరలో పోతుందనే వాస్తవమును గుర్తించెను మరియు అంగీకరించెను. అతడు వుండగలిగినంత కాలము దానిని పట్టుకుని వేలాడుటకు అతడు ప్రయత్నించలేదు. అతడు ఇక ఎంతమాత్రమును ఆలస్యము చెయ్యలేదు. అతడు ఇంకను గృహనిర్వాహకత్వము కలిగియున్నాడు మరియు అతడు దానిని కలిగియున్నప్పుడే తన భవిష్యత్తును భద్రపరచుకొనుటకు దానిని వినియో గించెను. అతడు దానిని త్వరలో కోల్పోవునని తెలిసిన దానినిబట్టి అతడు యుక్తిగా నడచుకొనెను. అతడు దానిని కలిగియున్నప్పుడే తన భవిష్యత్తు భద్రత కొరకైన బాగుకొరకు అతడు దానిని యుక్తిగా ఉపయోగించుకొనెను.

అన్యాయస్థుడైన ఆ గృహనిర్వాహకుడు మరింతకాలము ఉద్యోగము కోసము యాచించలేదు. అతనికి వర్తమానము తెలిసెను. తన ఉద్యోగము త్వరలో అంత మగునని అతడు తెలసికొనెను. అతడు తన యజమానుని యొక్క నిర్ణయమునుబట్టి ప్రలాపించుటకు తన సమయమును మరియు తన శక్తిని ఉపయోగించలేదు. అతడు తన భవిష్యత్తును భద్రము చేసికొనుటకు తనకు ప్రస్తుతమున్న పలుకుబడినిఉపయోగించుటచే అనుకూలవర్తనుడుగా మారిపోయెను.

*అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదలి పోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను.*

*లూకా 16:9.*

ఈ ఉపమానమునందు క్రైస్తవుల కొరకైన పాఠమును యేసు విస్పష్టముగా ఒక్క మాటలో తెలియజేసెను. "వెలుగు కుమారులు" యుక్తిగా ప్రవర్తించిన ఈ చెడ్డ గృహనిర్వాహకుని వలె ఎట్లు వుండరో యేసు మనకు చెప్పిన దానిని వినుటకు మనము లోబడవలెను. ఈ శక్తిమంతుడైన గృహనిర్వాహకుని తమకు మాదిరిగా చేసు కొనవలెనని యేసు క్రైస్తవులను హెచ్చరించుచున్నాడు. మనము అతని అను కూల ప్రవర్తనను నేర్చుకొనుటను కొనసాగించుదము.

*నన్ను ఈ గృహనిర్వాహకత్వపు పని నుండి తొలగించునప్పుడు వారు నన్ను తమ యిండ్లలోనికి చేర్చుకొనునట్లు ఏమి చేయవలెనో నాకు తెలియుననుకొని, తన యజమానుని ఋణస్థులలో ఒక్కొక్కని పిలిపించి - నీవు నా యజమానునికి ఎంత అచ్చియున్నావని మొదటివాని నడిగెను. వాడు - నూరు మణుగుల నూనె అని చెప్పగా - నీవు నీ చీటి తీసుకొని త్వరగా కూర్చుండి యేబది మణుగులని వ్రాసికొమ్మని వానితో చెప్పెను.* *లూకా 16:4-6.*

అతడు ఈ యుగమునందు సౌకర్యవంతమైన జీవితమును కలిగి యుందునని అతడు ఆశించెను గనుక ఇట్టి పనులు అతడు చేసెను. క్రైస్తవులు తమ నిత్యత్వపు నివాసమును భద్రత చేసుకొనుట యందు మరింత యుక్తిగా వుండవలసి యుండలేదా? కొలొస్స 2:9 వచనమునందు పదము ఉపయోగించినట్లుగా - తొమ్మిదవ వచనము నందలి "వారు" (they) అనుపదము దేవత్వమును (Deity) గూర్చి తెలియజేయు చున్నది. మన తండ్రియైన దేవుడు క్రీస్తునందు క్రైస్తవులను నిర్ణయించెను,అభిషేకించెను మరియు ముద్రించెను అను విశ్వాసము మనకున్నది (2 కొరింథి 1:22,22). యేసు మనకొరకు ఇప్పుడు నివాసములు సిద్ధము చేయుచున్నానని మనకు చెప్పెను(యోహాను 14:2). మనము పొందబోవు స్వాస్థ్యమునకు వాగ్దానముగా మనకు పరిశు ద్ధాత్మడు అనుగ్రహించబడెను మరియు మన నూతన దేహమునకు కూడా వాగ్దానము చేయ బడెను (ఎఫెసీ. 1:13,14; రోమా 8:10,11). "నిత్యమైన నివాసములలో" (9వ॥), "సత్యమైన ధనము" (11వ॥) మరియు "మీ సొంతమైనది" (12వ॥) అనుపదములు దేవుని రాజ్యము నందలి క్రైస్తవుల యొక్క నిత్యజీవపు స్వాస్థ్యమును గూర్చి తెలియ జేయుచున్నవి. (మత్తయి 19:29; 25:34; 1 పేతురు 1:3-5).

మరణము తరువాత విశ్వాసముగల క్రైస్తవుని యొక్క భవిష్యత్తును గూర్చి లేఖనములన్నియు సుస్పష్టముగా తెలియజేయుచుండినప్పుడు, మన సమస్యయేమై యున్నది? లోతుగా పరిశీలించిన ఇప్పటికి ఈ లోకము మానవులకు చెందుతుందని మరియు పరలోకము దేవునికి చెందుతుందని మనము నమ్ముచున్నాము. దేవుడు పరలోకమును మరియు భూమిని పరిపాలించు చున్నాడ

నుటలో ఎటువంటి సందేహములేదు. అయితే, క్రైస్తవులు కొందరు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొందురు (ఎఫెసీ. 5:5). స్వతంత్రించుకొనుట అనగా అర్థము అత్యంత సొంతముగా ఒకదానిని కలిగియుండుట అని అర్థము. రక్తమాంసములు గల ఈ శరీరముతో మనము నున్నప్పుడు ఇది సాధ్యపడదు, అయితే ఇది భవిష్యత్తులో విశ్వాసులైన గృహనిర్వాహకులకు సంభవించును (1 కొరింథి. 15:50).

ఈ లోకము అగ్నిచే దహించివేయబడుతుందని మనకు పరిశుద్ధాత్ముడు వెల్లడి చేసెను (2 పేతురు 3:7). ఈ లోకము కొన్నివేల సంవత్సరాలపాటు నిలిచి యున్నప్పటికినీ, మన భౌతిక జీవితములు గతించిపోవునని మనము యెరుగుదుము.యాకోబు ఈలాగు చెప్పెను, “మీరు కొంతసేపు కనబడి, అంతలో మాయమైపోవు ఆవిరి వంటి వారే” (యాకోబు 4:14). క్రైస్తవులు దేవుని వాక్యము నుండి ఈ సంగతులనన్నిటిని తెలసికొనగలరు మరియు అయితే అన్యాయస్థుడైన గృహ నిర్వాహకునివలె మనము యుక్తిగా లేమని యేసు చెప్పుచున్నాడు. కొద్దికాలము మన భవిష్యత్తును భద్రపరచు కొనుటకు దేవుని యొక్క “అన్యాయపు సిరి” ఉపయోగించుకొనుటను గూర్చి యేసు హెచ్చరించుచుండెను -అన్యాస్థుడైన గృహనిర్వాహకుడు సంపాదించుకొనుటకు యుక్తిగా నడచుకొనిన దానికంటే భవిష్యత్తు ఎంతో ఎక్కువగానున్నది. ఈ లోకములోనికి యేమియు తీసుకు రాలేదు, దీని నుండి యేమియు తీసుకొనిపోలేము అని లేఖనము మనకు తెలియ జేయుచున్నది (1 తిమోతి 6:7). మన యదార్థతను గూర్చి ఆలోచించవలె నని యేసు హెచ్చరించుచున్నాడు. ఒకానొక సందర్భములో మనము చెప్పిన మాటలకు మనము కట్టుబడియున్నప్పుడు ప్రజలు సత్యము పలుకుదురు. మన క్రియలను మన మాటలకు అనుగుణముగా నున్నప్పుడు క్రైస్తవులు యదార్థతను కలిగియుందురు. క్రైస్తవులు, తాము చనిపోయిన తరువాత పరలోకము నకు వెళ్ళు దుమని ఎంతగానో పాటలు పాడుదురు మరియు ప్రార్థింతురు. యేసు, మన గృహనిర్వాహకత్వము తన సువార్తతో మన మనస్సులు పునరుద్దరింపబడుట ద్వారా మార్పు చెందవలెనని హెచ్చరించుచున్నాడు.

*కాబట్టి మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండనియెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండనియెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును? లూకా 16:11,12.*

డబ్బు లేదా సిరి సమస్త కీడులకు మూలముకాదు. అది దేవునిని సంతోష పెట్టుటకు కావలసిన క్రియలను చేయుటకు ఉపయోగించవచ్చును. మన మీ లోకములో ఉండగా ఆహారమును భద్రపరచుకొనుటకు శరీరమునకు వస్త్రములు సమకూర్చుకొనుటకు అది ఉపయోగించబడవచ్చును. అది దేవుడు మనకు ఇచ్చుటకు ఉద్దేశించిన “సత్యమైన ధనము” ను సంపాదించుకొను రీతిగా ఉపయోగించబడవలెను. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. మన భవిష్యత్తు ఆయన చేతిలో ఉన్నది గనుక మనము దేవుని ప్రేమింపవలెను (1 కొరింథీ.1:8). ఆయన మనలను నరకములో పడద్రోయ శక్తిమంతుడు కాబట్టి మానమాయనకు భయపడవలసిన అవసరం ఉన్నది. (లూకా 12:5).

*ఎందుచేతననగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానా బాధలతో తమ్మునుతామే పొడుచుకొనిరి. 1 తిమోతి 6:10.*

మన స్వాస్థ్యమునందు మనము ధనము సంపాదించుకొనుట మరియు సంతోషముగా నుండుటకు యేకైకమార్గము దానిపైన గృహనిర్వాహకులుగా నుండుటయే. మనము ధనమును కలిగివుండుటకు ప్రయత్నిస్తే, అది మనలను కలిగి యుండును. మనము అన్యాయస్తుడైన గృహనిర్వాహకుడు వుండినంత జ్ఞానవంతులుగా వుందాము. మొదటిగా మనము మన ప్రస్తుత స్థానమును (జీవితమును) త్వరలో కోల్పోదుమని పూర్తిగా అంగీ కరించవలెను. అప్పుడు మనము గృహనిర్వాహకునిగా మిగిలివున్న సమయమును యేసు మనకొరకు సిద్ధము చేయుచున్న దానిని సంపాదించుటకు ఉపయోగించ వలెనని భావింతము. మనలో కొందరు దానిపై గృహనిర్వాహకత్వ మును కలిగి యుండుటకు ఎక్కువ లోకసంపదలు లేవు. మనలో కొందరు ఇతరుల కంటే గొప్పవారు కాదు అయితే మనము కొన్నింటి పై అధికారులుగా నున్నాము (లూకా 19:20-27). అల్పమైనను లేదా గొప్పదైనను, నియమము వర్తించును. భూమి మీద ఆయన పనిలో వాడుటకు, దేవునిచే ఇవ్వబడిన దానిని ఉపయోగించుటకు సమానమైన బాధ్యతను మనమందరము కలిగియున్నాము. మన చేతిలో ఉన్నది ఆయనది. మన సంపదలు పరలోకమందున్నవి (లూకా 16:12; 1 పేతురు 1:4).

*మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును, మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును. లూకా 16:10.*

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ యుగపు కుమారులను మరియు వెలుగు కుమారులను గుర్తించుము.
2. మన పాఠ్యాంశము యొక్క యేసు ఉపమానమునందలి ముఖ్యాంశము యేమైయున్నది?
3. క్రైస్తవుల కొరకు ఈ గృహనిర్వాహకుని గూర్చి యేసు యేమి సిఫారసు చేసెను?
4. ఈ సిఫారసు పత్రము కావలసిన వ్యక్తి యొక్క ప్రత్యేకమైన లక్షణములు యేమైయున్నవి?
5. ఎట్లు క్రైస్తవుల యొక్క పరిస్థితులు ఈ అన్యాయస్థుడైన గృహనిర్వాహకునికి సమాంతరముగా నున్నవి?

6. ఒకని ఆస్థి యొక్క భవిష్యత్తుని గూర్చి ముందుగానే హెచ్చరించబడుట, అది ఎట్లు ఆశీర్వాదకరమైయున్నది?

7. మన ప్రస్తుత గృహనిర్వాహకత్వము తీసివేయుటను గూర్చి క్రైస్తవులు యేమి చేయవలెను?

8. మన భవిష్యత్తును భద్రముచేసుకొనుటకు సిరిని ఉపయోగించుట వలన క్రైస్తవులకు వచ్చుకొన్ని సమస్యలను పేర్కొనుము?

9. యేసు చెప్పిన ఉపమానములోనికి విశ్వాసముగల క్రైస్తవుని యొక్క స్వాస్థ్యము ఎట్లు చేర్చబడెను?

10. ఎట్లు క్రైస్తవులు తమ అవసరతలకు కావలసిన దానికంటే ఎక్కువ ధనమును కలిగివుండగలడు మరియు సంతోషముగా నుండుట కొనసాగించగలడు?